# తెలుగు పోస్ట్

TELUGU DIGITAL NEWS PAPER

www.n9tv.in | Email: Telugupostnews@gmail.com

సంపుటి: 01 సంచిక: 220 | శనివారం, ఏప్రిల్ 05, 2025



## విలేకరులు కావలెను

తెలుగు పోస్ట్ డిజిటల్ దినపత్రిక మరియు ఎన్ 9 టివి న్యూస్ లో విలేకరులుగా పనిచేయడానికి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉత్సాహమున్న జర్నలిస్టులు కావలెను.

అర్హత: నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా కలిగి ఉండటం. 9396 201234 ఫోన్‌లో సంప్రదించండి.


# సాయినాథపురంలో చలివేంద్రం ఏర్పాటు

- మద్దాళి సాయి కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు
- ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, సీనియర్ నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్ హాజరయ్యారు
- మజ్జిగను పంపిణీ చేసిన నిర్వాహకులు



తెలుగు పోస్ట్ ప్రతినిధి,ల్కాజిరి : మండుతున్న ఎండల్లో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మద్దాళి సాయి కుమార్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి సాయినాథ్ పురంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, రోహిన్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జూల కంటి సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చలివేంద్రం ప్రారంభానికి ముందు గోమాతకు పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్దాళి సాయి కుమార్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు ఉచితంగా చల్లని నీరు, మజ్జిగ అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, ఇది తమ మిత్రబృందం సహాయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండే మద్దాళి సాయి కుమార్, వారి మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవిలో దాహార్తితో బాధపడుతున్న ప్రజలకు తాగడానికి స్వచ్ఛమైన నీరు, మజ్జిగ అందించడం మంచి కార్యక్రమమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దాళి సాయి కుమార్ మిత్రబృందం, ు స్థానికులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






మౌలాలిలోనీ ద్వారకామయి కాలనీలో సుమారు 27 లక్షల జిహెచ్ఎంసి నిధులతో సిసిరోడ్డు పనులను ప్రారంభించిన మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్. గత రెండు సంవత్సరాల క్రితం యుజిడి పనులను కూడా తామే చేసామని గుర్తు చేశారు. రోడ్ గుంతలమయంగా అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, ద్వారకామయి కాలనీవాసులు తరచూ ఈ సమస్య గురించి కార్పొరేటర్ వచ్చి ప్రస్తావించడంతో కార్పొరేటర్ ా అధికారులతో, మేయర్ తో ,కమిషనర్ తో తరచూ ఈ సమస్యపై ప్రశ్నించడం ద్వారా నిధులు మంజూరయ్యాయని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. గత 20 సంవత్సరా లుగా మౌలాలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే తమ సొంత లాభం చూసుకోవడమే తప్ప ఏ నాయకుడు పట్టించుకోలేదని తీరా ప్రారంభోత్సవం సమయానికి తగుదునమ్మ అంటూ అన్ని పార్టీలు వస్తున్నాయని ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్నారు. మల్కాజ్గిరి లోనే 740 పైగాఎకరాలు భూములు వక్ఫ్ కబంధహస్తాల్లో చిక్కుకుంటే స్పందించని నాయకులు, ఈరోజు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రాజ్యసభలో బిల్లును ప్రవేశపెడితే కనీసం మద్దతు కూడా తెలుపని వీళ్లు ,ప్రజల కష్టాలకు స్పందించనీ వీళ్ళు నాయకులా అని కార్పొరేటర్ ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు లింగరావు, మురళి, రమణ పాల్గొన్నారు.